విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 11, మార్చి - 2024 4 పేజీలు

టీడీపీకి ఓటు వేస్తే అభివృద్ధికి వేసినట్టే- షేక్. అబ్దుల్ అజీజ్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నారాయణకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టేనని, మన జీవితాలు మారాలంటే టిడిపి అధికారంలోకి రావాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గం 54 వ డివిజన్లో మన్సూర్ నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూగత టిడిపి ప్రభుత్వ హయాంలో తాను మేయర్ గా నారాయణ మంత్రిగా నెల్లూరు నగరానికి ఎనలేని అభివృద్ధి చేసి నెల్లూరు నగర రూపురేఖలను మార్చమని అన్నారు. అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తి నారాయణ అని కొనియాడారు. రాబోవు ఎన్నికల్లో నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారుకార్యక్రమం లోజహీర్ భాష, షాహీద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

వైసిపికి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేద్దాం..దోపిడీలు, మోసాలే జగన్ నైజం

టిడిపి ప్రభుత్వం కోసం జనం ఎదురుచూపులు: ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జగన్మోహన్ రెడ్డి మొదటినుంచి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని, సూట్ కేస్ కంపెనీలు సృష్టించి వేల కోట్లు దోచు కోబట్టే 16 నెలలు జైల్లో ఉండాల్సి వచ్చింది. ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని కూడా అదేవిధంగా దోచుకున్నాడు. ఈసారైనా ప్రజలు మేలుకోకపోతే బిడ్డల భవిష్యత్తు నాశనం అవుతుందని కందుకూరు టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నా రు. శంఖారావంకార్యక్రమాన్ని కందుకూరులో ఆదివారం ఉదయం 31వ వార్డు నాంచారమ్మ కాలనీ ప్రాంతాలలో నిర్వహించగా, నాగేశ్వరరావు పాల్గొని పార్టీ మినీ మేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలు పంచారు. జగనాసురుడు పెడుతున్న కష్టాలను ప్రజలు నాలుగున్నరేళ్లుఓపికగా భరించారు. ఇప్పుడు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వటానికి సిద్ధమయ్యారు కాబట్టే, వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది. . జగన్మోహన్ రెడ్డి ఓటమి ఖాయం అయిపోయింది. రాష్ట్రానికి 60 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని జగన్ పదే పదే చెబుతున్నారు. ఆ కంపెనీలు ఎక్కడున్నాయో ఎవరికీ తెలియదు. పరి శ్రమలు తేవాలన్నా, సంపద సృష్టించాలన్నా చంద్ర బాబుకే సాధ్యమవుతుందన్నారు.మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావా లన్నది ప్రజల ఆకాంక్ష. తాము ఓడిపోతామని వైసిపి నేతలే చెబుతున్నారు. టీడీపీ,జనసేన కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, గుత్తా శ్రీనివాసులు, అంబటి శ్రీనివాసులు, నల్లబోతుల మురళి, కొచ్చర్ల రమణయ్య,సవిడిబోయిన వెంకటకృష్ణ లాయర్ బెజవాడ కృష్ణయ్య,చిలకపాటి మధుబాబు, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ల రవిచంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కాకాణి, అదానిని లెక్కచేయం: సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు : కృష్ణపట్నం పోర్టులో టెర్మినల్ వ్యాపారం కట్టుపల్లికి తరలిపోకుండా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆదానీలు అడ్డుపడిన లెక్కచేయబోమని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. అదాని కృష్ణ పట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ వ్యాపారాన్ని అదాని తన సొంత పోర్టు అయిన కట్టుపల్లికి తరలించడంతో కంటైనర్ వ్యాపార కంపెనీలలో ఉద్యోగాలు చేస్తూ వ్యాపారం తరలిపోవడంతో ఆయా కంపెనీలు ఉద్యోగులను తరలించడంతో వారు ఆందోళన చేపట్టారు. వారికి మద్దతు పలికేందుకై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, జనసేన సర్వేపల్లి సమన్వయకర్త సురేష్ నాయుడు గోపాలపురం వద్ద వారు చేస్తున్న ఆందోళన వద్దకు వచ్చి వారితో కలిసి కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే ప్రయత్నం ఆదివారం చేశారు. దీంతో పోర్టు సెక్యూరిటీ వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా ఇరువురు వర్గాల మధ్య వాగ్వివాదం, తోపులాటలు జరిగి స్వల్ప ఉద్రిక్త త చోటుచేసుకుంది. దీంతో తమను పోర్ట్ వద్దకు పోనివ్వలంటూ అక్కడే ఉన్న పోర్టు అధికారులు తమ ఉన్నతాధికారులతో చర్చించాకే అనుమతిస్తామని చెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు. వెంటనే ఫోన్లో సీఈవో జీజే రావును పోర్టు అధికారులు సంప్రదించగా పోర్టు లోనికి వెళ్లేందుకు అనుమతించారు. దీంతో కొంత దూరం ప్రదర్శనగా వెళ్లడం జరిగింది. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు పునాది వేసింది తమ ప్రభుత్వం అని, అలాంటిది తమనే లోపలికి వెళ్ళనీయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 6,000 ఎకరాలను కోర్టు అభివృద్ధికి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నేటికీ సాల్టు రైతులకు చెందిన 650 ఎకరాలకు నేటికీ పరిహారం చెల్లించలేదన్నారు.ఏడాదికి ఎకరాకి సుమారు 6 లక్షల రూపాయల ఆదాయం రైతులకు వస్తుంటే అలాంటి దాన్ని కూడా వదిలేసుకుని నేడు సాల్ట్ రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. బొగ్గు, బూడిద స్థానికుల నెత్తిన పెట్టి, కంటైనర్ టెర్మినల్ వ్యాపారాన్ని ఎన్నూరు, కట్టుపల్లి లకు తరలించి, కంటైనర్ వ్యాపారం చేసే కంపెనీల కార్యాలయాలు మూతపడే విధంగా చేయడంతో సుమారు పదివేల మంది నేడు ఉపాధి కోల్పోయారన్నారు. ఆయా కంపెనీ ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారు నేడు కంపెనీలు తీసివేయడంతో ఉపాధి అవకాశాలు లేక బస్సులతో కుటుంబాలు నేడు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కంటైనర్ టెర్మినల్ వ్యాపారం తరలిపోవడం వల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని కూడా గండి పడిందన్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డి పోర్టుకు వత్తాసు పలుకుతూ ఉండడంతో పోర్టు యాజమాన్యం కాకాని కాళ్లు ఒత్తుతుందన్నారు. ఈనెల 12వ తేదీన పోర్టులో ఖాళీగా ఉన్న కంటైనర్లను తీసుకుని వెళ్ళింది షిప్ వస్తుందన్నారు. ఏ ఓడరేవులకు ఈ నెలలో ఎన్ని నౌకలు వస్తాయన్న విషయాన్ని ముందుగానే ఆయా నౌకాశ్రయాలకు సమాచారం ఉంటుందన్నారు. ఇతర పోర్టులకు కంటైనర్ నౌకలు వస్తుంటే కృష్ణపట్నం పోర్టుకు మాత్రం

2

విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతానని భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రమైన వింజమూరులో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని అన్నారు ఉపాధ్యాయుల ఆత్మీయతను ఏ విద్యార్థి మరువలేడు అని అన్నారు సుదీర్ఘ ప్రాంతాల నుండి అనేక కష్టంష్టాలను ఓర్చి వచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు మెట్ట ప్రాంతంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలలో చదివి అంచలంచలుగా ఎదిగి అమెరికాకు వెళ్లి నేను పుట్టిన గడ్డపై మమకారంతో ఈ ప్రాంత అభివృద్ధి సంపద సృష్టించడం కోసం వచ్చానని అన్నారు మీరందరూ ఆదరిస్తే ఈ ప్రాంతంలో మార్పు తెస్తానని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని కాకర్ల సురేష్ ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో ఎల్సి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సంక్షేమ వసతి గృహ వార్డెన్లు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫుజులుల్లా ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మర పారిశుధ్య పనులు నిర్వహించారు. ఇళ్ల మధ్యన పలు ప్రాంతాలలో కాలువలలో నిలబడి ఉన్న చెత్తను తొలగిస్తూ నీరు ముందుకు సాగుతూ నీరు పారే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు పట్టణంలోని జేఆర్ పేట ఎల్ ఆర్ పల్లి డిపో ఎదురుగా ఉన్న మెయిన్ బజార్ ప్రియదర్శిని నగర్ వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాలలో కాలువలలో పారుదల లేకుండా నీరు నిలబడిపోయిన ప్రాంతాలను పరిశీలించి జెసిబిల ద్వారా పూడిక తీసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పూడికతీత పనులను పరిశీలించిన అనంతరం కమిషనర్ షేక్ ఫజల్లుల్లా మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాలలో పంట కాలువలు మరియు మురికి నీటిపారుదల కాలువలలో ఆయా ప్రాంతంలో ఉండేవారు ఇంట్లోని వస్తువులను ట్యూబులు, కొబ్బరి బోండాలు, గుడ్డలు ఇతర వస్తువులను వేయడం వల్ల నీరు పారుదల లేకుండా నిలబడిపోయి దానివల్ల దోమలు విపరీతంగా పెరిగి పలు రోగాలకు కారణమవుతున్నాయని అందువల్ల నీరు పారేందుకు వీలుగా కాలువలో ఉన్న పూడికలను తొలగిస్తున్నామని తెలిపారు. అలాగే పలు ప్రాంతాలలో ఇళ్లల్లో సెప్టిక్ ట్యాంక్ లు నిర్మించకుండా నేరుగా కాలవలలోకి పైపులను పెట్టి ఉన్నారని దీనివల్ల తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని అటువంటి ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందిస్తామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గా ఉండే విధంగా కాలువలలో వ్యర్థాలను వేయకుండా పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ ఖాసీం, ఏఈ ప్రసాద్, కాంట్రాక్టర్ ఈశ్వర్ రెడ్డి ఇతర సిబ్బంది ఉన్నారు.

టిడిపి, బిజెపి భాగస్వామ్యం కాదు.. లొంగుబాటు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశం జనసేన బిజెపిల కలయిక రాష్ట్రం కోసమని చంద్రబాబు నాయుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఇది కేవలం చంద్రబాబు నాయుడు బిజెపికి లొంగుబాటుమే కానీ కలయిక కాదు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు నెల్లూరులో ఆదివారం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన భవన్లో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19కాలంలో తెలుగుదేశం బిజెపి కలయిక రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విషయం ఎంపి సీఎం సాధించిందని దానికి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని అదేవిధంగా పోలవరం విషయంలో 28% పూర్తి చేసిన చంద్రబాబు నాయుడు 74% పూర్తి చేశానని చెప్పటం ఎంతవరకు సబబుఅని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రానికి రాజధాని లేకుండా పోవడానికికారకులుఎవరుచంద్రబాబు,జగన్మోహన్ రెడ్డి లు అని ఇప్పటికే రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు అని వారికి తగిన గుణపాఠం చెప్పే సమయం త్వరలోనే వస్తుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విషయంలో బిజెపి ఎంత నిర్లక్ష్యంగా వహించిన ఈరోజు చంద్రబాబు నాయుడు దానిని సమర్థిస్తూ ఎన్డీఏ కూటమిలో చేరడం, తెలుగుదేశం జనసేన బిజెపిల కలయిక రాష్ట్రానికి మరణ శాసనమేనని. బిజెపితో కలిసిన ఏ ప్రాంతీయ పార్టీలో కూడా భవిష్యత్తు లేకుండా పోయినాయి అనేదా విషయాన్ని చంద్రబాబు నాయుడు ఇప్పటికీ గ్రహించకపోవడం చాలా బాధాకరమైన శ్రీనివాసరావు అన్నారు ఏది ఏమైనా దేశంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తన ఇష్టానుసారంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ద్వారా వ్యక్తం చేస్తూ దేశాన్ని

2

కాకాని, అదానిని లెక్కచేయం: సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే నౌకల సంఖ్య సున్నాగా ఉందన్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డి కంటైనర్ టెర్మినల్ వ్యాపారం తరలిపోతే తానే ముందుండి అడ్డుకుంటానని చెప్పిన గోవర్ధన్ రెడ్డి నేడు ఒక్క నౌక కూడా కష్టపట్టణం పోర్టుకు వచ్చే పరిస్థితులు లేవన్న విషయం స్పష్టంగా తెలుస్తుంటే ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కంటైనర్ బోర్డు విషయంపై గతంలో తాను సీఈఓ చర్చించగా 15 రోజుల వరకు తనకు అవకాశం ఇస్తే వ్యాపారం సజావుగా జరిగేలా చర్యలు చేపడతామని చెప్పడం జరిగిందన్నారు. అయితే నెల పూర్తయిన నేటికీ తనకు సీఈవో తనను కలిసేందుకు అపాయింట్మెంట్ ఇవ్వలేదని, కంటిన్యూ వ్యాపారం తరలిపోవడంతో నిరాశ్రయులైన వారు చేస్తున్న ఆందోళన కు మద్దతు తెలిపేదకై తాను వస్తే లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తాను పిలుపునిస్తే వేల సంఖ్యలో నేడు కృష్ణపట్నం పోర్టుకు లోపలికి చొచ్చుకుని వెళ్లి గేట్లు సైతం పగలగొట్టుకుని వెళ్లే పరిస్థితి నెలకొంటుందని, అలాంటి పరిస్థితి రానీయకుండా పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్ వ్యాపారాన్ని కొనసాగించాలని కోరారు. కంటైనర్ టెర్మినల్ వ్యాపారం తరలిపోతుంటే ఏపీ మారి టం బోర్డు ఏమి చేస్తుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డి పోర్టులో టోల్గేట్ పెట్టి దండుకుంటూ, అవినీతికి పాల్పడి సుమారు రూ.3000 కోట్ల అవినీతి సంపాదనను సంపాదించడం జరిగిందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని కంటైనర్ టెర్మినల్ వ్యాపారంఇతర రాష్ట్రాలకు తరలిపోతుంటే, రాష్ట్ర ఆదాయానికి గండిపడుతుంటే, చూస్తూ ఉండిపోవడం విచారకరమన్నారు. స్థానిక శాసనసభ్యులు అయి ఉండి కూడా దీనిని వ్యతిరేకించకపోవడం ఏంటని ప్రశ్నించారు. శుభాలు వెయ్యి కోట్ల ఆదాయం రాష్ట్రానికి వస్తుండే, సుమారు 12 వేల మంది వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు పొంది జీవనం సాగిస్తుంటే టెర్మినల్ వ్యాపారం వాళ్ళ కడుపు కొట్టి తన సొంత పోర్టుకు తరలించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. పోర్టు తన పరిధిలోని కి వస్తే అడ్డుకోవాలి తప్ప రాష్ట్ర ప్రభుత్వం వేసిన రోడ్డుపై కూడా వెళ్లకూడదని అడ్డుకోవడం ఏమిటని సెక్యూరిటీని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాకాని గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టే కంటైనర్ వ్యాపారం తరలిపోకుండా, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న కోర్టు యాజమాన్యంపై అవసరమైతే ప్రజల పక్షాన యుద్ధం చేయాలని ఆయన కోరారు. అనంతరం జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రిగా ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టు లో టోల్గేట్ పెట్టుకుని అవినీతికి పాల్పడుతూ కంటైనర్ టెర్మినల్ వ్యాపారం తరలిపోతుంటే పోర్టు యాజమాన్యానికి అండగా ఉండడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వాజ్, సర్వేపల్లి ఇన్చార్జి కొమారి నందయ్య, మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, నాయకులు ముజీబ్ భాష, వెంకటరమణయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ముత్తుకూరు, టిపి. గూడూరు మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, నాయకులు ఏ కొల్లు కోదండ రామయ్య, కొత్తపల్లి రమేష్, ఆలూరు విష్ణువర్ధన్ రావు, సతీష్ నాయుడు, అక్కయ్య గారి ఏడుకొండలు, షఫీ ఉల్లా, ఎల్లయ్య, భాస్కర్ రెడ్డి, దీనయ్య, పల్లాల కృష్ణయ్య, శ్రీధర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, బిజెపి భాగస్వామ్యం కాదు.. లొంగుబాటు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా ఆర్థికంగా కృంగదీసే విధంగా పాలన సాగిస్తున్న అందిని దానిని ఎదుర్కొనేందుకు సమాయత్నం కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ మొదటిసారి అధికారం చేపట్టిన నాడు అభివృద్ధి అని చెప్పారు కానీ అభివృద్ధి కంటే మతమార్యాన్ని కార్పొరేట్ శక్తుల అభ్యున్నతికి కృషి చేస్తూ భారతదేశాన్ని లౌకిక దేశం నుండి మతపర దేశంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ హిందు ముస్లిం క్రైస్తవు ఒకరిపై ఒకరి దాడి చేసుకున్నటువంటి సంఘటనలు జరుగు లేదని కానీ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నెల్లూరులో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో రాష్ట్రంలో బతకలహాలు పెరిగాయని చెప్పడం జరిగితే దానికి తెలుగుదేశం జనసేనలు రాష్ట్ర ప్రజలకు ఏమి సమాధానం ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తన అరెస్టులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని ఈరోజు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది ఏమైనా రానున్న భవిష్యత్తు భారతదేశాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, మరో రెండు మూడు రోజులలో రాష్ట్రంలో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఉమ్మడిగా కలిసి పోటీ చేసే స్థానాలనుప్రకటించడంజరుగుతుందని. కనుక ఈ ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేసి వారిని గెలిపించి బిజెపి తెలుగుదేశం జనసేన వైసీపీల అభ్యర్థులను ఓడించాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మూలం రమేష్ మాదాల వెంకటేశ్వర్లు ఎం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో సిమెంట్ బెంచిల ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని రేవూరు గ్రామానికి చెందిన పాశం వినయ్ ఇంజనీరింగ్ విద్యార్థి గత ఆరు మాసాల క్రితం చెన్నైలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వినయ్ జ్ఞాపకార్థంగా ఆదివారం వినయ్ పుట్టినరోజు కావడంతో వారి తల్లిదండ్రులైన పాశం వెంకటేశ్వర్లు,మమత స్నేహితులు వినయ్ పుట్టినరోజు కానుకగా గ్రామంలో పలుచోట్ల సిమెంట్ తో తయారుచేసిన బెంచీలను ఏర్పాటు చేశారు.గ్రామస్తులకు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

జడ్పీ హైస్కూల్‌లో జరిగిన వాలీబాల్ పోటీల విజేతలకు బహుమ తులు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని కండలేరు డ్యామ్ జడ్పి హైస్కూల్‌లో ఎన్ వై కె ఎస్ సహా యంతో కామాక్షి మహిళా మండలి కండలేరు డ్యామ్ మహిళా మండలి అధ్యక్షురాలు పి.రమణమ్మ అధ్వర్యంలో కండలేరు డ్యామ్ హైస్కూల్ మైదానంలో జరిగిన వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అంద జేశారు.ప్రధమ బహుమతి విజేతలు పోదలకూరు యూత్ వాలీబాల్ టీం కెప్టెన్ జయంత్ కు షీల్డ్ మరి యు సర్టిఫికెట్ అందజెసారు. రెం డవ బహుమతిగా వాలీబాల్ కెప్టెన్ కండలేరు డ్యామ్ అశోక్ కుమార్ కు బహుమతులు కామాక్షి మహిళా మండి అధ్యక్షురాలు పి.రమణమ్మ చెతుల మీదుగా బహుమతులు అం దజేశారు ఈకార్యక్రమంలో ఎన్ వై కెవాలంటీర్లు శోభన్ బాబు,మైథిలి, హరీష్ కుమార్,తదితరులు పాల్గొ న్నారు.

పాతూరు నుండి భారీగా టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పాతూరు నుండి పెద్ద ఎత్తున నాయకులు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పాతూరులో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి కృష్ణారెడ్డి, కావలి పెద్ద చెరువు మాజీ డైరెక్టర్ వాకా శ్రీనివాస్ రెడ్డి, అమ్ములూరు రఘురామిరెడ్డి, కంసాని శ్రీకాంత్, బొంత సురేష్, కొర్సుపాటి రవీందర్ రెడ్డి, వాకా చంద్రారెడ్డి, వింత నారపరెడ్డి, గొడ్డేటి శ్రీనివాసులు, గుద్దేటి పవన్, తదితరులు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే 5వ వార్డు ఇంచార్జి చిలకపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనిగర్ల మనోహర్ ఆధ్వర్యంలో జనిగర్ల మనోజ్ కుమార్ యాదవ్, తిక్క శివకృష్ణ యాదవ్, గొడ్డేటి శ్రీనివాసులు యాదవ్, గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్, గొడ్డేటి సుధీర్ కుమార్ యాదవ్, కోమట్ల ఈశ్వర్, రామలింగం నరహరి, రామలింగం నాని, బొంత సురేష్, ఆవుల శివకృష్ణ, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కావలి నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు.

కృష్ణపట్నంలో అన్నాభిషేకం

విశాలాంధ్ర- ముత్తుకూరు: విశాఖపట్నంలోని శ్రీ కామాక్షి సమేత మనుమ సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకుని జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి ఆదివారం అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ ఈవోరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మేళా తాళాల మధ్య, పురోహితు ల అర్చనల మధ్య నిర్వహించారు అన్నాభిషేకం నిర్వహించారు. అభిషేకం పూర్తయ్యాక అభిషేకం చేసిన అన్నంతో సుమారు 3000 మందికి ఆదరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అలంకరణ చేశాక పంచామృతాన్ని కూడా పంపిణీ చేశారు. అనభిషే కం కార్యక్రమంలో టిడిపి పోలీస్ హీరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బస్సులులేక ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులఅగచాట్లు?



విశాలాంధ్ర -రాపూరు : ప్రజలను భాదలు పెట్టడమే నా వైసిపి పరిపాలన ఇదెనా ప్రజారాజ్యం? ప్రయాణికులు ఆర్టీసి బస్టాండ్‌లో బస్సులు లేక మ హిళలు చిన్నపిల్లల్లో తల్లులు ముసలి వారు, హాస్పిటల్‌కు పోయేవారు వారి బాధలు వర్ణనాతీతం ఎండలో బాధ పడుతు ప్రజలను ఇబ్బంది పెట్టి సభలకు ఉన్న బస్సులను తీసుకోని పోవడం ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎమిటి అని ప్రయాణికులు బక్కక్కోరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెసె ప్రజా పాలన ఇదెనా అని పలు రకాలు విమర్శలు గుప్పించారు.

సిద్ధం సభకు భారీగా తరలిన నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో నిర్వహించిన సభకు ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి మండలం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. శాసనభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పాలన ఐదేళ్ల పాటు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ నాయకులను రానున్న ఎన్నికలకు సిద్ధం చేసేందుకు ఏర్పాటు చేసిన సభకు ఆత్మకూరు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లామని, తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగా మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని, ఇంత మంది అభిమానులు ఒకే చోట ఉండి సంక్షేమ సారధిని మళ్లీ చేసుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం నుండి సుమారు 10వేలకు పైగా తరలివెళ్లామని వివరించారు.

కనులవిందుగా ఆదిదంపతుల కళ్యాణం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని శ్రీ నీల కంఠేశ్వర స్వామి వారి సన్నిధి లో ఆది దంపతుల కల్యాణ మహోత్సవం శైవ ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉభయదారులు అయిన కైకాల సమాజిక వర్గానికి చెందిన పెద్దలు స్వామి వారి కల్యాణ తంతు దగ్గర ఉండి భక్తి శ్రద్ధలతో నిర్వహించేలా చర్యలు చేపట్టారు.కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద సెట్లు బడితల. రమణయ్య,బడితల శివరామయ్య కైకాల సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు బడితల శ్రీనివాసులు కైకాల యూత్ ఫోర్స్ సభ్యులు ఏకోళ్లు సాయి కిషోర్ పలమాల అరుణ్,బడితల నరేంద్ర,బడితల అభిషేక్ కంబోతు వినయ్ తదితరులు పాల్గొని స్వామి అమ్మవారాలను స్వయంగా మోసుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ -2 క్రమాన్ని విజయవంతం చేయండి ఎంపీడీవో షేక్ .రఫిక్ అహ్మద్



విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఈనెల12 న వలేటివారిపాలెం మండలం శాఖవరం సచివాలయం ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ .2 శిబిరమును నిర్వహించంబడును. కనుక శాఖవరం సచివాలయ పరిది లోని ప్రజలందరూ హాజరై ఆరోగ్య సేవలను సద్వినియోగించు కోవలసినదిగా కోరుచున్నాము.శిబిరము ఉ 09.30 గం ప్రారంభమగును కనుక యం.పి.పి.,జడ్.పి.టి.సి., యం.పి.టి.సి., కో అప్షన్ మెంబర్ లు సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలందరు తప్పకుండా హాజరు కావలసినదిగా కోరారు.

విపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతసాగరం నాయకులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గం, అనంతసాగరం మండలం మంచాలపల్లికి చెందిన టీడీపీ నాయకులు మధుసూదన్ ఆధ్వర్యంలో మంచాలపల్లి, ముస్తాపురం గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆయన నివాసానికి చేరుకున్న వారువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారికి మద్దతు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు శక్తివంచన లేకుంతా తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంచాలపల్లి, ముస్తాపురం గ్రామాలకు చెందిన బీసీ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని ఓడించేందుకు కంకణం కట్టుకోండి : సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: రాబోయే సార్వ త్రిక ఎన్నికల్లో అవినీతిపరుడు కాకాని ఓడించేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోని యుద్ధం చేయాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మనుబోలు మండలం ఎల్ ఎన్ పురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో సోమిరెడ్డికు క్రేన్ గజమాలతో సత్కరించారు. బాణాసంచా మేళతాళాలతో గ్రామం పశుమయంగా మారింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం బస్సు చార్జీలు కరెంట్ చార్జీలు పెద్ద ఎత్తున పెంచిందని విమర్శించారు. ఆయన ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం సర్వనాశనమైందని వివరించారు. మంత్రి కాకాని డబ్బు కోసం అయితే తాను జనం కోసం పనిచేస్తున్నానన్నారు. మూడోసారి తనను గెలిపించాలని కోరారు. కాకాని నీచమైన భాష వాడుతున్నారని ప్రజలు గమనించాలని సూచించారు. మట్టి మశానం బూడిద అమ్ముకొని కాకాని సొమ్ములు చేసుకున్నాడని విమర్శించారు. కడపలో లేని దుర్మార్గం సర్వేపల్లి లో దాపరించిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండుసార్లు కాకాని గెలిచి సామాన్యులకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సర్వేపల్లి రిజర్వాయర్ కొండలు గుట్టలు అన్ని కాకాని మింగే సారని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మనుబోలు మండలంలో మంత్రి కాకా నీ కు ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆక్వా రైతులకు యూనిట్ రెండు రూపాయలకు కరెంటు అందించామని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ఆరు రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తోందని విమర్శించారు. నా సిరక మందు విక్రయాలు చేస్తూ ప్రజలు ప్రాణాలకి హాని కలిగిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, రామకృష్ణయ్య ,మధు నాయుడు, మస్తాన్ నాయుడు, ఉడత విజయ్, వెంకటరమణారెడ్డి, సానే వెంకటరమణయ్య, కిరణ్ కుమార్, దొడ్డపనేని రామానాయుడు, మేడుకొండ రామానాయుడు, కృష్ణమనాయుడు ,సర్పంచ్ సునీల్ కుమార్,పచ్చిపాల రామిరెడ్డి ,రమేష్ రెడ్డి, అశోక్ ,మైనార్టీ నాయకుడు అమీర్, చల్లగిరి ప్రసాద్, సాని వెంకట రమణయ్య, ఉడత రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటి ముఖ్య అనుచరుడు గుంజి ప్రసన్న కుమార్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 35వ వార్డు నుండి పలువురు టీడీపీ లో చేరారు. కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ ముఖ్య అనుచరుడు గుంజి ప్రసన్న కుమార్, బీజేపీ కావలి పట్టణ ఉపాధ్యక్షులు బాలు యాదవ్, విజయమ్మ, సుశీలమ్మ, మల్లి సుబ్రహ్మణ్యం, మల్లి మురళి, సూరి, వెంకటేష్ యనమల రవి, హజరత్ నాయుడు, గుంజి ప్రభాకర్, కృష్ణ, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి నియోజకవర్గ టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జనసేన కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, 35వ వార్డు మాజీ కౌన్సిలర్, వార్డు సీనియర్ నాయకులు కొమర రమణయ్య, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విముక్తి సంఘటన అధ్వర్యంలో మహిళా సభ

విశాలాంధ్ర -రాపూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో (హిం దూ స్కూల్) నందు మహిళా సభ జరిగింది.ఈ సభకు స్త్రీ విముక్తి సం ఘటన జిల్లా కార్యదర్శి ఆర్. రత్నమ్మ అధ్యక్షతన జరిగిన సభలో మహిళల హక్కులను కాలరాస్తూ , దాడులను, హింసను ప్రేరేపిస్తున్న మతతత్వ రాజకీయాలకు, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం అన్న రాష్ట్ర పిలుపులో భాగం ఈ సభ జరుగుతోందని ఆర్.రత్నమ్మ తెలియ జేసారు. అంతర్జాతీ య మహిళా దినం స్ఫూర్తిని వివరించా రు.స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కా ర్యదర్శి పి. కొండమ్మ మాట్లాడుతూ మార్చి 8 శ్రామిక మహిళల పోరాటా నికి చిహ్నమని, బేటి బచావోబేటి పడావో అంటూ, మహిళలను గౌరవి స్తామని, వీరే నా అక్క చెల్లెమ్మలంటూ నినాదాలిచ్చే పాలకులు మహి ళలకు రక్షణ కల్పించడంలేదన్నారు. ప్రతి గంటకు 51 పోలీసు కేసులు నమో దవుతున్నా యని మతత్వ బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై హింస పెరిగిపోతుంద న్నారు. దళితులపై, ఆదివాసీ మహిళల పైదాడులు పెచ్చు పెరిగి పోతు న్నాయన్నారు. ఉపాధి లేమి ఒక వైపు అధిక ధరలు మరొక వైపు నిరు ద్యోగం ఇంకొక వైపు రోజు రోజుకు పెరిగి పోతున్నా యన్నారుపాలకులు ప్రజలను ప్రజా కర్షక పధకాలను చుట్టూ తిప్పుతూ మహిళల నిత్య జీవన సమస్యలను

పరిష్కరించే వైపుగా పాలకులు ఆలో చించడం లేదన్నారు. రైతుకూలీ సం ఘం జిల్లా కార్యదర్శి జి. సునీత మాట్లాడుతూ మహిళా మల్ల యోధులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపిని శిక్షించాలని ఆందో ళన చేసినందుకు నడి వీధిలో వాళ్ళను ఈడ్చిపారేశారు. ఈ పాలకులకు మహిళలపై గౌరవం వుందా? మణిపూర్ లో గిరిజన మహిళలపై నానా అకృత్యాలకు ఒడిగట్టితే, మన ప్రధాని నోరు విప్పక పోవడం శోచనీయ మన్నారు.పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు దారిద్ర్యంలోకి,అభద్రతలోకి నెట్టి వేయబడుతు న్నారన్నారు.ఈ సమస్యలన ప్రక్క దారి పట్టించడానికే ప్రజలను కుల మత, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చ గొట్టుతున్నారు.కాదంటే రాముణ్ణి కొలవవంటున్నారన్నారు.పాలక వర్గాల భ్రమల్లో పడకుండా సమస్యల పరిష్కారం కోసం మహిళలంతా సంఘటిత పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.రైతు కులీ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. సుబ్బారాయుడు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోని సంక్షోభం వల్ల గ్రామాల్లో మహిళల పడుతున్న కష్టాలనువివ రించారు.ఈ కార్యక్రమంలో రాజమ్మ, చిన్నక్క, పిచ్చమ్మ, నీలమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో మహిళా శంఖారావం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : ఈ ఐదేళ్లలో నష్టపోయింది చాలు.. ఇకనైనా మేల్కొందాం. మన తలరాతను మనమే మార్చుకుందాం. జగన్మోహన్ రెడ్డిని సాగనంపుదాం. తెలుగుదేశం పాలనను తెచ్చుకుందాం... అంటూ, మహిళలంతా సైన్యంలా ముందడుగు వేస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ, సౌజన్య చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం నేటితో 10వ రోజుకు చేరుకుంది.పథకాలు గురించి లోతుగా వివరిస్తూ స్థానికులను ఆకట్టుకుంటున్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శ్రీరాంనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50లక్షలు కేటాయించి శంకు స్థాపన కూడా చేస్తే .... వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా పక్కన పెట్టిన విషయాన్ని స్థానికులు సౌజన్యకు తెలపగా... రాబోయే ప్రభు త్వంలో ఆ నిర్మాణాన్ని మనమే మొదలుపెట్టి పూర్తిచేద్దామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఇంటూరి నాగేశ్వరరావు ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మాజీ వార్డు కౌన్సిలర్ ముచ్చు వరమ్మ, వార్డు మహిళ నాయకులు, పట్టణ మహిళ నాయకులు గుమ్మడి మాల్యాద్రి, బూసి రాజు, చెంచు కృష్ణ, యల్లంటి మాల్యాద్రి, యనమల కనకరాజు, పెద్దకత్తుల రవి, పిరతల బాలాజీ, దార్ల శీను, గెంటినపల్లి ప్రసాదు, చరణ్ తేజ, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలివెళ్లిన వైసీపీ నాయకులు..

విశాలాంధ్ర -మర్రిపాడు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేదరమెట్ల లో ఆదివారం నిర్వహించే సిద్ధం సభకు మర్రిపాడు మండలం నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వెంకట సుబ్బిరెడ్డి, సచివాలయ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి,భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మరియు మాజీ వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు,గంగినేని రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి సహకారంతో 1000 మందికి పైగా మండలంలోని 24 పంచాయతీల నుండి బస్సులలో మరియు పలు వాహనాలలో సిద్ధం సభకు బయల్దేరి వెళ్లారు.

సిద్ధం సభకు తరలిన వైసిపి కార్యకర్తలు

విశాలాంధ్ర-ఉదయగిరి : బాపట్ల జిల్లా మేదరమెట్ల లలో జరుగుతున్న సిద్ధం సభకు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు మండలం నుంచి సుమారు పదివేల మంది బస్సులలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది బస్సులన్నీ పూర్తిస్థాయిలో ప్రజలతో నిండిపోయాయి అనంతరం ర్యాలీగా బయలుదేరి మేదరమెట్లకు పయనం అయ్యాయి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

అద్దంకిలో సిద్ధం సభకు వైసీపీ నేతలు

విశాలాంధ్ర - రాపూరు : జగన్మోహన్ రెడ్డి తల పెట్టిన సిద్ధం సభకు రాపూరు మండలం నుంచి 2 వెలమందితో బయలు దేరడం జరిగిందని రాపూరు మండల వైసిపి అధ్య క్షులు పాపంకన్ను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారాయణరెడ్డితెలియజెసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దంకి లో ఆదివారం జరిగే సిద్ధం సభకు తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, వేంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి పర్య వేక్షణలో మండల ప్ర ముఖులు రాపూరు ఎఎంసి మాజీ చెర్మన్ పాఫకన్ను మధుసూధన రెడ్డి సారద్యాంలో ఆదివారం ఉదయం 30 బస్సులు, మినిబస్సు లు, కార్లలో సుమారు 2 వేల మంది ప్రజాప్రతినిధులు, మండ ల నాయకు లు,స్థానిక నాయకులతో బయలుదేరారు.వీరందరికి అన్ని సౌకర్యాలు కల్పించె బాద్యతులు మండల ప్రముఖులు పాపక న్ను దయాకర్ రెడ్డి,దందొలు లక్ష్మీ నారాయణరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ లో అద్వార్యంలో మండల నాయకులతో నిర్వహించారు. మండల ప్రముఖులు,శ్రీకి రెడ్డి రాఘవరెడ్డి చారిటేబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా కా ర్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా, దుగ్గిరె డ్డి నారసింహ రెడ్డి,కొప్పుల లీలా మో హన్ రెడ్డి,మాదాల పిచ్చి రెడ్డి, ఏటూరు బ్రదర్స్ మొరళీ రెడ్డి,విజయశేఖర్ రెడ్డి,ఎండి అల్తాఫ్ బేగ్,కలపాటి మధురెడ్డి, బొమ్మిరె డ్డి రమణా రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, కేతా సుబ్బారెడ్డి,మస్తాన్ రెడ్డి, రమేష్ రెడ్డి, అబ్దుల్ గని,భూపతి జయ రామయ్య, దాసరి రమణయ్య, వర బాబు, సం జీవ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, నాయకులు జై జగన్ నినాదాలతోరాపూరుమద్దు ల మడుగు సేంటర్ నుండి బయలు దేరాయి.

సిద్ధం సభకు తరలి వెళ్లిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర -ముత్తుకూరు : ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద ఆదివారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఆదేశానుసారం పార్టీ మండల కన్వీనర్ మెట్టవిష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి ఒకటి,పెద్ద గ్రామాల నుండి మూడు బస్సులు సుమారు మండలం నుండి 50 బస్సులు వరకు వైసిపి కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు. బ్రహ్మదే వం పంచాయతీ నుండి ఐదు బస్సులు, పోలం రాజు గుంట పంచాయతీ నుండి దువ్వూరు కోదండ రామిరెడ్డి నాయకత్వంలో ఒక బస్సు, పంటపాలెంలో సర్పంచ్ ఆలపాక సీనయ్య, స్థానిక నాయకులు మారు సుధాకర్‌రెడ్డి లు ఆధ్వర్యంలో మూడు బస్సులలో, ఈపూర్ నుండి స్థానిక నాయకులు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఒక బస్సు, దొరువుల పాలెం పంచాయితీ నుండి స్థానిక నాయకులు సహకారంతో రెండు బస్సులు, పెదతా పోలూరు పంచా యతీలు స్థానిక నాయకుడు పోలిరెడ్డి చిన్నపరెడ్డి సహకారంతో రెండు బస్సుల లో, ముసునూరు వారి పాలెం లో స్థానిక సర్పంచ్ మణుగూరు జనార్దన్ రెడ్డి సహకారంతో బస్సులు, స్థానిక నాయకులు రవికుమార్ రెడ్డి సహకారంతో, నేలటూరు పంచాయతీలో స్థానిక నాయకులు శ్రీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూరు కోటారెడ్డి, ఈపూరు గిరిధర్ రెడ్డి జిల్లా సహకారంతో రెండు బస్సులలో, పైనాపురం పంచాయతీలో స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివ ప్రసాద్‌ల సహకారంతో రెండు బస్సులు, పొట్టెం పాడులో పార్లపల్లి జనార్ధన్ రెడ్డి సహకారంతో ఒక బస్సు,ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని నాయకుల సహకారంతో ఐదు బస్సులు లలో ముఖ్యమంత్రి సభకు జనం తరలించినట్టు నాయకులు తెలిపారు.

విపిఆర్‌కు మద్దతుగా నెల్లూరు హబ్ అధినేత అరవింద్ రెడ్డి భారీ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నెల్లూరు హబ్ అధినేత అరవింద్‌రెడ్డితన అనుచరులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం మాగుంట లేఅవుట్‌లోని వేమిరెడ్డి నివాసానికి ర్యాలీగా చేరుకున్న వారువి.పిఆర్ కి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ తెలుగుదేశం-జనసేన కూటమి విజయానికి కృషి చేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తు బాగుంటుందని వివరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వారి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిదంపతులు ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలోని రామకృష్ణ నగర్‌లో ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. నాలుగు రోజులుగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం చేరుకున్నవిపిఆర్ దంపతులకు ఉభయదాతలు,జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు,లక్ష్మీ కాంతమ్మదంపతులు, ఆలయ కమిటీ ఛైర్మన్ కేశవరావు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకుల, కార్య కర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : జనార్దన స్వామి కళ్యాణ మండపంలో యు టి ఎఫ్ ఐద్వా, డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు.. ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి ఇంటూరినాగేశ్వరరావుమాట్లాడుతూ ముందుగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల శక్తి ఒక్క మహిళలకే ఉందని, ప్రస్తుతం అన్ని రంగాల్లో వాళ్ళు సాధిస్తున్న విజయాలకు ప్రతి ఒక్కరు హేట్సాఫ్ చెప్పాలన్నారు. ఒక వైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరో వైపు వివిధ వృత్తులలో అద్భుతాలు సాధించడం మహిళలకే చెల్లిందని ప్రశంసించారు. సమాజ గమనాన్ని మార్చే శక్తి కూడా మహిళలకే ఉందని, ప్రస్తుతం కళ్ళెదుట జరుగుతున్న పరిస్థితులను అర్థం చేసుకొని, మార్పుకు నాంది పలకాలని నాగేశ్వరరావు సూచిం చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఐద్వా, సిఐటియు కమిటీలలోని మహిళా నేతలు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కొట్టే వారి రథాల విజయ యాత్ర జయప్రదం చేయండి

కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్

విశాలాంధ్ర-లింగసముద్రం : కొట్టే వారి లక్ష్యం - కొణిదెల వారి విజయం వంటి ఉన్నత ఆశయంతో కొట్టే ఉదయ భాస్కర్ గారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 25 ప్రచార రథాలు నేడు కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన సందర్భంగా వారి విజయ యాత్రను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా భాస్కర్ రావ్ మాట్లాడుతూ ముందుగా కొట్టే వారి వంశీకులు అందరికీ ధన్యవాదాలు. శ్రీకాళహస్తి కి చెందిన కొట్టే సాయి గారు, అలగే మన నియోజకవర్గ కొట్టే వారి వాహనాలు సమన్వయ కర్త కొట్టే నారాయణ గారుల ప్రోద్భలంతో మన నియోజకవర్గంలో కూడా జనసేన - టీడీపీ - బిజెపి కూటమి గెలుపే లక్ష్యంగా ఈ వాహనాల యాత్ర ఉంటుంది. ముందుగా సోమవారం ఉదయం 8 గంటలకు కందుకూరు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి వలేటివారిపాలెం లింగసముద్రం రాళ్ళపాడు రిజర్వాయర్ మీదుగా పెదపవని నుంచి గుడ్లూరు ఉలవపాడు మండల కేంద్రములలో ఈ యాత్ర కొనసాగుతుంది . కావున యావన్మంది ప్రజానీకం ఈ యాత్ర లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఇనకొల్లు శ్రీనివాసులు జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు కందుకూరు మండల అధ్యక్షుడు గోకరాజు మదన్ లింగసముద్రం మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహం పట్టణ అధ్యక్షుడు బింకం నాగేంద్ర ఉలవపాడు మండల జనసేన నాయకులు షేక్ మహబూబ్ బాషా కేసారపు లక్ష్మణ్ గుడ్లూరు మండల జనసేన నాయకులు అన్నంగి చలపతి మూలగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కావలిలో ఏఐవైఎఫ్ నూతన కమిటీ : జిల్లా కన్వీనర్ షేక్.మున్నా

విశాలాంధ్ర-కావలి:నెల్లూరు జిల్లా కావలిలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని, జిల్లా కన్వీనర్ షేక్.మున్నా ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ ఏఐవైఎఫ్ కావలి కార్యదర్శిగా హరి ప్రసాద్ నాయుడు, అధ్యక్షులుగా ఫిరోజ్, సహాయకార్యదర్శిగా అజయ్ ను నియమించారు. మొత్తం15మందితో ఈ నూతన కమిటీ నియమించినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకునూతన కమిటీ కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉచిత పథకాలతో ప్రజలను, విద్యార్థులను, నిరుద్యోగులను వైసిపి ప్రభుత్వం మభ్యపెడుతుందని విమర్శించారు.ప్రజలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయకుండా, రాజకీయలబ్ది పొందే ఉచిత పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని విమర్శించారు. ప్రజలకు కావలసింది ఉచిత విద్య, వైద్యం అని అన్నారు. విద్య,వైద్యం సమాజంలో నిత్యవసరమని అన్నారు. ఉన్నత విద్యావంతులుగా అయ్యేందుకు విద్యను,అవసరమైన మేర ప్రతి ఒక్కరికి వైద్యాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, సిపిఐకావలి నియోజక కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు జనసేన ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉపాధ్యాయిని సంఘ సం స్కర్త,కవయిత్రి స్త్రీ విద్యా భివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే వర్ధంతిసందర్భంగా నెల్లూరు సిటీ మినీబైపాస్సం దుగలవిగ్రహానికి జనసేన పార్టీనివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ బడుగు బలహీన,నిమ్న కులాల మహిళలకు విద్యాఆవశ్యకతను తెలియజేయడమే కాకుండా ప్రథ మంగా బాలికల పాఠశాల నేర్పరచి వారి జీవన ప్రమాణాలు పెంపొందిం చేందుకు ఎంతగానో కృషి చేశారు. సమాజంలో అట్టడుగున బతుకు తున్నవారికి విద్యనేర్పు కోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా విద్య నేర్పించే మార్గాలను సూచించినవారి సామాజికస్పృహకు సాటిలేని కృషిచేసిన ఆ మానవతా మూర్తికి జనసేనపార్టీ తరఫున నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో మహిళలు కృష్ణవేణి, నిర్మల, హసీనా, ప్రశాంత్ గౌడ్, హేమచంద్రయాదవ్, బన్నీ, శీను, కేశవ, మౌనిష్తదితరులు పాల్గొన్నారు.

రేపు కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాగూర్కు భారతరత్నఅవార్డు వచ్చిన సందర్భంగా కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ నెల్లూరు టౌన్ హాల్‌లో ఈనెల 12వ తేదీ మంగళవారం సాయంత్రం 3 గంజరుగుతుందని కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వి.రామచంద్రమూర్తి తెలిపారు. నెల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్‌కు కేంద్రప్రభుతం భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షనియమన్నారు. కర్పూరి ఠాగూర్‌ను బీహార్ అంబేద్కర్ అనేవారని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరచిపోలేవన్నారు ఠాగూర్ అభినందన సభలో ఐజిశాంతి భద్రతలు రవీంద్రనాథ్ బాబు, ప్రముఖ కవి విమర్శకులు డాకర్ లక్ష్మీనరసయ్య, అంతర్జాతీయ కవిపెరుగురామకృష్ణ రిటైర్డ్ ఎస్పీ తోటప్రభాకర్, తాడికొండా నరసింహారావు, వినుకొండ సుబ్రహ్మణ్యం, బీసీ నాయకులు ఒట్టూరు సంపత్ రాజ్ యాదవ్, బొమ్మికిషోర్ రాష్ట్ర, జిల్లా బడుగు బలహీనావర్గాల నాయకులు పాల్గొంటారు. ప్రజ లందరు పాల్గొని సభను జయప్రదం చేయాలనీ కోరారు ఈ సమావేశంలో కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి కందుకూరు శ్రీకుమార్ డాక్టర్ కాకాణి మాల్యాద్రి, వివిఎల్ నారాయణరావు. గిరి తదితరులు పాల్గొన్నారు.

కరేడు కార్యదర్శిపై విచారణ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీ కార్యదర్శి పై ఉన్నత అధికారులు విచారణకు ఆదేశించారు. సదరు అధికారి అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వా నికి చెందవలసిన పన్నులను దారి మళ్లిస్తున్నాడు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.ఈ విషయమై కరేడు కు చెందిన వ్యక్తి నెల్లూరు లోని స్పందన లో వివరంగా అర్జీ రూపంలో సమర్పించి తమ పంచాయతి కి సదరు కార్యదర్శి వల్ల సుమారు నాలుగు కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని అతని పై విచారణ జరిపించాలని కోరారు.దాని పై స్పందించిన ఉన్నత అధికారులు కందుకూరు డివిల్పీఓ ను విచారణ జరిపి నివేదికను జిల్లా అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. అయితే దీని తో సదరు అర్జీ దారుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా ఇలాంటి విచారణ సమయంలో సదరు కార్యదర్శి తీవ్రమైన అలజడి సృష్టించి కేసులు పెట్టుకునేలా ప్రవర్తించాడని అతని వల్ల అర్జీదారులకు ఇబ్బంది నలుపునే పరిస్థితి ఉంది కాబట్టి విచారణను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పర్యవేక్షణలో జరపాలని అధికారుల అభ్యర్థించాడు అంత కాకుండా విచారణ పారదర్శకంగా జరిపి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

తెలుగుదేశం, జనసేన, బీజేపీ పొత్తు చారిత్రాత్మకం

విశాలాంధ్ర-కొండాపురం: సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేనపార్టీలతో పొత్తు చారిత్రక అంశమని కొండాపురం మండల టిడిపి కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడి పోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం,రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం, లక్షల ఎకరాల సాగుభూములు ఉన్నప్పటికీ నీటికి నోచుకోని రైతాంగం కోసం, రాష్ట్రానికి ఒక చిరునామాగా ఉండాల్సిన రాజధాని కోసం తెలుగుదేశం పార్టీ బిజెపితో, జనసేనతో పొత్తు కుదుర్చుకోవాల్సి వచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పరిపాలనకు చరమగీతం పలకాల్సిందేనని మూడు పార్టీల పొత్తుతో వైయస్సార్సీపి పతనం కాక తప్పదన్నారు.మద్యపానం పూర్తిగా నిషేధిస్తానని అధికారం రాగానే నాశిరకం మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటూ ఎంతోమంది మృతికి ప్రభుత్వమే కారణమైందని ఈ రాష్ట్రంలో జరిగిన మద్యం మరణాలన్నీ ప్రభుత్వ హత్యలు అని ఆయన అన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై విరక్తి చెంది ఉన్నారనిఅన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అవినీతి అక్రమాలు చేసే వైసీపీ ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు, బిజెపి జనసేన పొత్తుతో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు సీఎం అవుతారన్నారు.

గణిత భావనలపై పట్టు...వంద మార్కులు కొట్టు

విశాలాంధ్ర - కొండాపురం :మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు కష్టంగా భావించే సబ్జెక్టు గణితం. గణిత పరీక్ష బాగా రాస్తే పదో తరగతి పాస్ అయినట్లే అనేది ప్రతి సాధారణ విద్యార్థి భావన. గణితం పాస్ కావడమే కాక, వందకి వంద మార్కులు సాధించేందుకు సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేస్తున్నారు. గణిత ప్రశ్నపత్రం మొత్తం 100 మార్కులకు 33 ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. గణితంలో మొత్తం 14 అధ్యాయాలు ఉన్నాయి. వాస్తవ సంఖ్యలలో యూక్లిడ్ భాగాహార న్యాయం, అంకగణిత ప్రాథమిక సిద్ధాంతం, కసాగు, గసాభా, కరణీయ సంఖ్యలుగా చూపే 8 మార్కుల సమస్యలు, సంవర్గమాన న్యాయాలు సాధన చేయాలి. సమితులలో వెన్ చిత్రాలు, సమ్మేళనం, ఛేదనం, భేదం భావనలపై పట్టు సాధించాలి. వర్గ, ఘన బహుపదులలో గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధాన్ని తెలిపే సూత్రాలను గుర్తుపెట్టుకోవాల్సి ఉంటుంది. గ్రాఫ్ సమస్య సాధన చేయాలి. రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాల రాత సమస్యలు నేర్చుకోవాలి. అంక శ్రేఢి, గుణశ్రేఢికి సంబంధించిన అన్ని సూత్రాలు నేర్చుకోవాలి. నిరూపక జ్యామితిలో గురుత్వ కేంద్రము, సరేఖీయాలు, వైశాల్యాలు కనుక్కోవడం సాధన చేయాలి.